క్లుప్తంగా

నేడు కృపాలక్ష్మి ఎన్నికల ప్రచారం

వెదురుకుప్పం: మండలంలోని నల్లవెంగనపల్లె గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.

రామిరెడ్డి కుటుంబానికి పరామర్శ


నివాళులు అర్పిస్తున్న కృపాలక్ష్మి

వెదురుకుప్పం: మండలంలోని తంగేళిమిట్ట గ్రామంలో శనివారం అనారోగ్యంతో మృతి చెందిన రామిరెడ్డి(65) కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి పరామర్శించారు. విషయం తెలుసుకున్న ఆమె ఆదివారం గ్రామంలో పర్యటించి రామిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు రామయ్య, పేట ధనుంజయరెడ్డి, సుబ్రమణ్యం, కార్యకర్తలు ఉన్నారు.

గురుప్రసాద్ మృతి తీరని లోటు


గురుప్రసాద్ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

కార్వేటినగరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన గురుప్రసాద్(51) అకాల మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. ఆదివారం గురుప్రసాద్ గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం అందుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆర్కేవీబీపేట గ్రామానికి వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, అండగా నేనున్నానని భరోసా కల్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ మాజీ సభ్యులు లోకనాథరెడ్డి, స్థానిక నాయకులు పలువురు ఉన్నారు.

గరుడ సేవను వైభవంగా జరిపించండి

నగరి: పట్టణ పరిధిలో టీటీడీ ఆధీనంలో ఉన్న శ్రీకరియమాణిక్య స్వామి ఆలయంలో కంచి గరుడసేవ ఉత్సవాన్ని వైభవంగా జరిపించాలని ఆలయ సేవాసభ్యులు స్థానిక ఆలయ అధికారి వెంకటరమణకు ఆదివారం వినతి పత్రం సమర్పించారు. మే 23వ తేదీ జరిగే ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బోర్డులు, విద్యుత్ దీపాలంకరణ, వారం రోజులు ముందుగా ఏర్పాటు చేయాలని కోరారు. స్వామివారి వాహనసేవ ముందు కోలాటాలు, భజన బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లకు సన్నాహాలు చేయాల్సిందిగా కోరారు.

కారు ఢీకొని యువకుడి మృతి


గంగ మృతదేహం

నగరి: పట్టణంలోని ధర్మాపురం వద్ద ఆదివారం తిరుపతి– చెన్నై జాతీయ రహదారిపై కారు ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలు.. ఏర్పేడు నుంచి నగరి వైపుగా వస్తున్న కారు అకస్మాత్తుగా టైర్ పంక్చర్ కావడంతో అదుపు తప్పి పక్కనే ఉన్న ఇంటి ప్రాంగణంలోకి దూసుకెళ్లి గంగ (25) అనే యువకుడిని తొక్కుకుంటూ చెట్టును ఢీకొట్టి ఆగింది. దీంతో యువకుడు అక్కడికక్కడే మరణించాడు. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన గంగ ఇక్కడ రాళ్లు కొట్టే పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్ సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాణిపాకంలో భక్తుల రద్దీ

కాణిపాకం: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వేసవి సెలవులు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తారు. వేకువ జామున నుంచే ఆలయంలో పూజలు ప్రారంభం కాగా భక్తులు కిటకిటలాడారు. ఎండను సైతం లెక్కచేయకుండా స్వామి దర్శనం కోసం భారీగా క్యూకట్టారు. ఆలయ అధికారులు కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనభాగ్యం కల్పించారు.

రోజాను భారీ మెజారిటీతో గెలిపిద్దాం



మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు, మంత్రి రోజాకు మద్దతు తెలుపుతున్న ప్రజావేదిక నాయకులు

- పిలుపునిచ్చిన ప్రజావేదిక నేతలు
- ఇంతలా ఆదరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు: మంత్రి రోజా

పుత్తూరు: కార్మిక, కర్షకుల కోసం ఆవిర్భవించిన ప్రజావేదిక సంఘం నగరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్కే రోజాకు మద్దతు ప్రకటించింది. ఆదివారం స్థానిక ఏడీకే కల్యాణ మండపంలో మంత్రి ఆర్కే రోజాను ప్రజావేదిక తిరుపతి జిల్లా కార్యదర్శి కె.కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కె.మురగారెడ్డి ఘనంగా సన్మానించి, తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ 2014లో తాను గెలిచినా ప్రతిపక్షంలో ఉన్నానని, 2019లో రెండోసారి గెలిపించడం ద్వారా జగనన్న దయతో మంత్రినయ్యానని తెలిపారు. కోవిడ్ సమయంలో రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు తనవంతు సాయం అందించానని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీ, షాదీమహల్, మున్సిపల్ పార్క్ వంటి శాశ్వత అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రజావేదిక ఆధ్వర్యంలో ఇంతమంది తనకు మద్దతు ప్రకటిస్తూ ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందని, తనను నగరి ఎమ్మెల్యేగా మూడోసారి గెలిపించాలని అభ్యర్థించారు. అంతకు ముందు మురగారెడ్డి మాట్లాడుతూ తాము ప్రజల పక్షాన అడిగిన ప్రతి పనిని కాదనకుండా చేసిపెట్టిన రోజమ్మకు తాము మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. అందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవకై పరితపిస్తున్న రోజాను గెలిపించుకోవల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజావేదిక సభ్యులు, అనుబంధ కార్మిక సంఘాల సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పుత్తూరులో..

పుత్తూరు: మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చిన ఘనత ఒక్క వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందని నగరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌కే రోజా అన్నారు. సంక్షేమ సారథిగా ప్రజా రంజక పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఆదివారం వేపగుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి రోజా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల కోసం పాటు పడే ఇలాంటి సీఎం మనకు రావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని అభివర్ణించారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే పథకాలు మంజూరు చేసేవారని గుర్తు చేశారు. నేటి జగనన్న ప్రభుత్వంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు.

గేట్‌పుత్తూరులో..

మున్సిపాలిటీలోని 7, 8, 9 వార్డుల్లో మంత్రి ఆర్‌కే రోజా కుటుంబ సభ్యులు లక్ష్మీ, సుమతి, లావణ్య ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరి మహిళా ఎమ్మెల్యేగా మంత్రి ఆర్కే రోజాకు హ్యాట్రిక్ విజయం అందించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వడమాలపేటలో..

మండల కేంద్రమైన వడమాలపేటలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నేత రామ్‌ప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరి నియోజకవర్గంలో మంత్రి రోజా చేసిన అభివృద్ధిని చూసి మరోమారు ఆదరించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కొనసాగాలంటే రాష్ట్రంలో జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలని, అలాగే నగరిలో రోజాను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని కోరారు.

ఆశీర్వదించండి..


శ్రీనివాస థియేటర్ యాజమాన్యంతో మంత్రి

నగరి: ఆశీర్వదించండి.. అభివృద్ధి కొనసాగిస్తానని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆదివారం నగరి శ్రీనివాస థియేటర్ యాజమాన్యం వారిని కలిశారు. రెండుసార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేను చేశారని ఇందులో ఐదేళ్లు మాత్రమే పార్టీ అధికారంలో ఉందని ఆ కాలంలోనే గతంలో ఎవరూ చేయలేనంత అభివృద్ధి చేసి చూపానన్నారు. శ్రీనివాస థియేటర్ యాజమాన్యం వారు ఆమెను దుశ్శాలువలతో సత్కరించారు.

మేనిఫెస్టోకు ఆకర్షితులై..



పుత్తూరు: మండల పరిధిలోని తడుకు పంచాయతీ సుబ్బారెడ్డి ఇండ్లుకు చెందిన రవితో పాటు పలువురు టీడీపీ నాయకులు ఆదివారం మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇటీవలే తెలుగుదేశం పార్టీలో చేరిన వీరంతా జగనన్న మేనిఫెస్టోకు ఆకర్షితులై తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. రోజమ్మ గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, శాప్ డైరెక్టర్ యాదవేంద్రరెడ్డి, రమణ, నాని, ప్రభురాజు, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.


నేడు వైఎస్సార్‌సీపీలో చేరిన రవి, (ఇన్‌సెట్) ఇటీవల టీడీపీలో చేరిన రవి

జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యం


పులికల్లులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

పెనుమూరు(కార్వేటినగరం): రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని తిరిగి జగనన్నను సీఎం చేద్దామని రాష్ట్రప్రభుత్వం సలహాదారు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గం పరిశీలకులు మహాసముద్రం దయాసాగర రెడ్డి, పారిశ్రామికవేత్త కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి పెనుమూరు మండలం పులికల్లు గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రజల కష్టాలు కళ్లారా చూసిన తర్వాతే సీఎం జగనన్న నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు బస్సుయాత్ర ద్వారా ఆచరణ సాధ్యమైన మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వస్తున్నారని తెలిపారు. జగనన్న ప్రజలకు ఏ హామీ ఇచ్చినా కచ్చితంగా అమలు చేస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విజయకుమార్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు దొరస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ద్రాక్షాయణి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యశోదారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, మండల యువత అధ్యక్షులు లోకేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, సర్పంచ్‌లు దూది వెంకటేశులు, జయచంద్రారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, గంధం ముని, పులికల్లు బాలాజి రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన దుర్యోధన వధ


దుర్యోధనుడితో తలపడుతున్న భీముడి పాత్రధారి

వెదురుకుప్పం: మండలంలోని మొరవ గ్రామంలో ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో గత 10 రోజులుగా జరుగుతున్న మహాభారత ఉత్సవాలు ఆదివారం దుర్యోధన వధతో ముగిశాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. తదుపరి భాగవతారిణిచే సుమతి హరకథా కాలక్షేపం జరిగింది. అనంతరం మధ్యాహ్నం దుర్యోధన వధ ఘట్టాన్ని కళాకారులు రక్తికట్టించారు. ముందుగా గంగమడుగులో దాక్కొని ఉన్న దుర్యోధనున్ని భీమసేనుడు లాక్కొచ్చి చేసే యుద్ధ సన్నివేశం ఆహుతులను అలరించింది. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్యోధనుడి ప్రతిమ వద్ద సాగిన భీమ, దుర్యోధన వేషధారుల భీకర పోరు భక్తులను ఆకట్టుకుంది. ఇద్దరి మధ్య వీరోచితంగా సాగిన పోరులో దుర్యోధనుడు తనువు చాలించాడు. కళాకారుల ప్రదర్శన రక్తి కట్టించారు. తదుపరి ధర్మరాజుల పట్టాభిషేకం జరిగింది. సాయంత్రం అమ్మవారి అగ్నిగుండ ప్రవేశాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు కంకణధారులై ఉపవాసాలతో అ గ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు తీర్చుకున్నా రు. మండలంలోనే మొరవ గ్రామంలో అమ్మ వారి ఆలయంలో మొదటిగా సాగిన మహాభారత ఉత్సవాలు ప్రతి రోజూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. నిర్వాహకులు బోడిరెడ్డి మోహన్‌రెడ్డి, తారక్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సంక్షేమ పాలన కావాలంటే జగనన్న రావాలి



ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న సర్పంచ్ అనురేఖ, లిల్లీ, నాయకులు

పాలసముద్రం: రాష్ట్రంలో మరోసారి ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండానే అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి పేదవర్గాల ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందిస్తారని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసి యాదవ్ తెలిపారు. ఆదివారం వారు ఆముదాల పంచాయతీ సర్పంచ్ అనురేఖ, సింగిల్‌విండో డైరెక్టర్ లిల్లీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సంక్షేమం కొనసాగాలంటే మరోమారు వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో రైతు భరోసా చెర్మన్ పోలయ్య, చంద్రశేఖర్‌రాజు, వరదరాజు, చిన్నవరదరాజు, సిద్దమండడి, అరుల్, కుట్టి, ప్రేమ్‌కుమార్, రవిరెడ్డి, పుత్తూరు కేశవరెడ్డి, గురుప్రసాద్, వేణు, గోపి, నరసింహనాయుడు, ప్రకాష్, ఆనందన్, షణ్ముగరెడ్డి, మండల పరిధిలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మేలో తిరుమలలో విశేష ఉత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో మే నెలలో జరిగే ఉత్సవాలను టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. మే 3న శ్రీ భాష్యకారుల ఉత్సవాల ప్రారంభం, 4న సర్వ ఏకాదశి, 10న అక్షయ తృతీయ, 12న శ్రీభాష్యకారుల శాత్తుమొర, శ్రీరామానుజ జయంతి, శ్రీశంకర జయంతి నిర్వహిస్తారు. 17 నుంచి 19వ తేదీ వరకు శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు, 22న నృసింహ జయంతి, తరిగొండ వెంగమాంబ జయంతి, 23న శ్రీ అన్నమాచార్య జయంతి, కూర్మ జయంతి జరుగుతాయి.

మా సోదరి కృపాలక్ష్మిని గెలిపించండి

కార్వేటినగరం: సంక్షేమ పథకాల లబ్ధి పారదర్శకంగా అందాలన్నా, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఒకటో తేదీనే ఇంటి గుమ్మంలోకి పింఛను చేరాలన్నా వైఎస్ జగన్‌మోగన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. ఆదివారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం పరిధిలోని గాజులకండ్రిగ, సుద్దగుంట, చింతతోపు, బండ్రేవుకాలనీ గ్రామాల్లో ఎంపీపీ లత, సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవైఎస్ జగనన్న పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తే ఓర్వలేని చంద్రబాబు అండకో నెత్తి నోరు బాదుకున్నారని విమర్శించారు. గతంలో 600 హామీలు అమలు చేస్తానని చెప్పి ఎగ్గొట్టిన చంద్రబాబును నిన్ను నమ్మం బాబు అంటూ ఇంటికి పంపించారన్నారు. మళ్లీ ఇప్పుడు అదే సంక్షేమం అందిస్తానని చెబుతున్న చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తన తండ్రి కళత్తూరు నారాయణస్వామి చేసిన అభివృద్ధిని చూసి తమ సోదరి కృపాలక్ష్మిని గెలిపించాలని ఆమె కోరారు.


గాజులకండ్రిగలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రతిభా గాంధీ

కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ గోపి, చందురాజు, పట్టాభిరెడ్డి, గోపి, ఆర్.సుబ్రమణ్యం, మురళి, కొండరాజు, కట్లరవి, ఆరుముగం, దాము, గోవిందరాజులు, హరి, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరు రూపురేఖలు మార్చేస్తా


వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

- మీ దీవెనలే గెలుపునకు సోపానాలు
- ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అభ్యర్థన

వెదురుకుప్పం: ''మీ చల్లని దీవెనలే నా గెలుపునకు సోపానాలు.. మీకు మంచి చేయడానికి సీఎం జగనన్న మీ చెంతకు పంపాడు.. ఆయన పాలన అంతా పేదలకు స్వర్ణయుగాన్ని తలపించింది. ఈ ఎన్నికల్లో మీరు తీసుకునే నిర్ణయంతోనే బడుగు, బలహీన వర్గాల ప్రగతి ఆధారపడి ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి కే.కృపాలక్ష్మి అన్నారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాల అమలు, పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి పేదల గుండెల్లో సీఎం జగనన్న గూడుకట్టుకున్నారని స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని అగ్గిచేనుపల్లె, ఎస్సీ కాలనీ, దేవరగుడిపల్లె, ఎస్సీ, ఆదారెడ్డిపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..

మీ ఇంటి ఆడపడుచుగా తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి పనులతో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. సంక్షేమం కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ముందుగా అగ్గిచేనుపల్లెలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి దనంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ బోడిరెడ్డి నారాయణరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, మాజీ ఎంపీపీ పురుషోత్తం, ఎంపీటీసీలు చిన్నబ్బ, తోకలమురళీరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్‌లు రంగారెడ్డి, గోవిందయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు మునిరత్నం రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఈశ్వర రెడ్డి, సంతోష్, భాస్కర్‌రెడ్డి, రాజారెడ్డి, గోవిందన్, పెద్దిరెడ్డి, చిన్నబ్బరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శివాజి, సీనియర్ నాయకుడు భీమశంకర్‌రెడ్డి, యువత మండల అధ్యక్షుడు గణపతిరెడ్డి, చంద్రబాబు, డిల్లీ, విజయశేఖర్‌రెడ్డి, శివ, నాగరాజు, బాలాజి, రైతు విభాగం మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి ఉమాచంద్రారెడ్డి, రాము, రామ్మూర్తి, ఉమాపతి, గోవిందరెడ్డి, రవికుమార్ రెడ్డి, చంద్రారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టండి

శ్రీరంగరాజపురం: పేదవారికి పెత్తందారులకు మధ్య జరిగే ఈ కురుక్షేత్ర యుద్ధంలో పేదవారి వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అండగా ఉన్నారని మండల కన్వీనర్ మణి అన్నారు. మండలంలోని ఆదివారం శెట్టివానత్తం , వేణుగోపాలపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారానికి వెళ్లిన నాయకులు ప్రజలు అడుగడుగునా పూలమాలు వేసి మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అఖండ మెజారిటీతో గెలిపించి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రఘునాథరెడ్డి, ధనంజయులు, లక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు రమణప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, మురళి ఆదినారాయణ రెడ్డి, దామునాయుడు, లోకనాథరెడ్డి, జనార్ధన్, చంద్రారెడ్డి, హరిరెడ్డి, నవీన్, శివలింగం, మణి, మార్కొండయ్య, బాబు, రాజ, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.


మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ యూత్


పార్టీలో చేరిన టీడీపీ యూత్‌తో మంత్రి రోజా

నిండ్ర: మండలంలోని కొత్తఆరూరు గ్రామానికి చెందిన టీడీపీ యూత్ పలువురు ఆదివారం మంత్రి రోజా నగరి పార్టీ కార్యాలయంలో ఆమె సమక్షంలో పార్టీలో చేరారు. మండల కన్వీనర్ వేణురాజు, నరేష్, హిమాచలం ఆధ్వర్యంలో టీడీపీ యూత్ నాయకులు సతీష్‌కుమార్, మహేష్, యుగంధర్, సురేష్‌బాబు, సాయిసతీష్, పవన్‌కుమార్, ఈశ్వర్, కార్తీక్, గోవర్ధన్, యువరాజ్, ఢిల్లీబాబు, ఎం.రాజా తదితరులు పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పరిపాలన, మంత్రి రోజా చూపుతున్న ఆదరాభిమానాలు చూసి ఆమె వెంట ఉంటామని, పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పెనుమూరు(కార్వేటినగరం): పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92లో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం జరిగింది. పర్యాటక కేంద్రమైన పులిగుండు టూరిజం శాఖ వసతిగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో 90 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. 32 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా హాజరు కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ముందుగా ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మూడు దశాబ్దాల తర్వాత ఇలా ఒక్కటి కావడానికి పూర్వ విద్యార్థులు దూది నిరంజన్, కారేటి జ్యోతీశ్వరరెడ్డి, తోకల జ్ఞానకిశోర్, మహ్మద్ రఫీ, జి.వినాయక, కె.కేశవులు ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. త్వరలో ఓ ట్రస్ట్ ఏర్పాటు చేసి మొదట తమ పూర్వ విద్యార్థుల్లో వెనకబడిన వారిని ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. తర్వాత మండలంలోని పేద విద్యార్థుల చదువుకు ట్రస్ట్ ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు.


1991- 92 నాటి పూర్వ విద్యార్థులు